To
The Municipal Commissioner,
Hindupuram Municipality.

**File No: 77(11)/SAC/COO(S)/GEN/2017, dt: 05.01.2018.**

Sub: SAC- Misuse of IHHLs funds in S. Sadlapalli of 13th Ward in Hindupur Municipality during the year 2015-16- Report Call for-Reg

Ref: Lr No-Nill, dt: 19.12.2017, of the People Residing at S.Sadlapalli, 13th Ward, Hindupuram Municipality.

@@@@@@@

Attention is invited to the subject and reference cited.

A representation was received by the people representing from S. Sadlapalli of 13th Ward in Hindupur Municipality and they informed that the funds released for construction of IHHLs under Swachh Bharat Mission were misused in that ward during the year 2015-16.

In this regard, the Commissioner is requested to enquire and submit a detailed report on the above misuse so as to enable this office to take further necessary action.

Yours faithfully,
**D MURALIDHAR REDDY,IAS**
**MANAGING DIRECTOR**

Encl: 1. As above.
2. Paper clipping of Andhra Jyothi on 16.12.2017.

Copy to the Director of Municipal Administration, MA & UD, for information and necessary action.

Signature Not Verified

Digitally signed by D Muralidhar Reddy
Date: 2018.01.06 00:01:17 IST
Reason: Approved

963629/2018/AO-SAC

తేదీ: 19-12-17

మహారాజరాజశ్రీ గౌరవనీయులైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ శాఖా మంత్రి వర్యులకు,

హిందూపురం మునిసిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు లో S. సడ్లపల్లి వారు వినయపూర్వకముగా వ్రాసుకొన్న మనవి అర్జీ ఏమనగా!

MJ APSAC

**విషయం: స్వచ్ఛ భారత్ లో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం లో అక్రమార్కుల గురించి**

అయ్యా !

మేము హిందూపురం మునిసిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు లోని ఎస్. సడ్లపల్లి లో నివాసము ఉంటున్నాము. మాకు ప్రభుత్వం వారు ప్రతి ఇంటికి ఒక మరుగు దొడ్డి నిర్మాణం చేపట్టాలనే సంకల్పం తో స్వచ్ఛ భారత్ లో బాగంగా మరుగు దొడ్డి నిర్మాణం చేపట్టి 2015-16 సం,,నకు గాను ఎన్నో అక్రమాలకు పాల్పడి నిధులు దుర్వినియోగం చేసినారు. దీనికి సంబదిత సమాచారం ఆంధ్రజ్యోతి పత్రికలో 16-12-2017 రోజున ప్రచురించడం జరిగింది. దీనిలో ఎన్నో లక్షల ప్రజా ధనం దుర్వినియోగం చేసి ఎన్నో అక్రమాలకు పాల్పడినారు. కావున దీనిపై మీరు సమగ్ర విచారణ జరిపి భాద్యులపై తగిన చర్యలు తీసుకొంటారని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు

13 వ వార్డు గ్రామ ప్రజలు

Encl:

1. Andhra Jyothi Paper

# అక్రమాలను అడ్డుకోని జియోట్యాగింగ్



ఆటోనగర్‌లో నివాసములేని ఇంటికి నిర్మించిన మరుగుదొడ్డి



సడ్లపల్లిలోని ఎన్టీఆర్‌కాలనీలో బిల్లు అయ్యాక బేసన్ బయటకు తీసేసిన దృశ్యం



పాత మరుగుదొడ్డికే బిల్లు మంజూరైన దృశ్యం

మూడు గోడల వరకే నిర్మించిన మరుగుదొడ్డి



- **పనులు పూర్తికాకనే బిల్లుల మంజూరు**
- **పాత మరుగుదొడ్లకే బిల్లులు**
- **ఓ నాయకుడి చేతివాటం**

**హిందూపురం టౌన్ :** ప్రభుత్వం చేపడుతున్న అన్ని పథకాలకు జియో ట్యాగింగ్‌చేసి అక్రమాలను, అవినీతిని అరికట్టాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యోచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా మరుగుదొడ్లకు, ప్రభుత్వ గృహాలకు జియోట్యాగింగ్ చేస్తున్నారు. దీని ద్వారా అర్హులైన వారికే లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని భావించారు. అయినాకానీ జియోట్యాగింగ్ అక్రమాలను అడ్డుకోలేదని హిందూపురంలోని ఓ వార్డులో పరిస్థితిని చూస్తే అర్థం అవుతోంది. పట్టణంలోని 13వ వార్డులో అధికార పార్టీకి చెందిన ఓ వార్డు నాయకుడు 2015-16 సంవత్సరానికిగాను మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ వార్డులో 249మరుగుదొడ్లు మంజూరుకాగా కొన్ని మరుగుదొడ్లను సొంతంగానే నిర్మించుకున్నారు. అయితే వీటిలో కొన్నింటిని అధికార పార్టీకి చెందిన నాయకుడు చేతివాటం ప్రదర్శించి ఆయనే కాంట్రాక్టర్ అవతారమెత్తి నిర్మించారు. ఇక్కడే అసలు లొసుగు మొదలైంది. ఆటోనగర్‌లో నివాసాలు లేని ఇళ్లు, అవి కూడా పూర్తికానిచోట మరుగుదొడ్లు నిర్మించాడు. అదేవిధంగా సడ్లపల్లిలోని ఓ ప్రాంతంలో దాదాపు 20మరుగుదొడ్లు రెండు, మూడు గోడల వరకే నిర్మించారు. ఇదేమని అడిగినా మీకెందుకు బిల్లులు మంజూరు చేయించుకోవడం నాబాధ్యతని వారికి నచ్చజెప్పినట్లు తెలిసింది. అంతేకాక కొన్ని గతంలో నిర్మించుకున్న మరుగుదొడ్లకే స్వచ్ఛభారత్ ముద్రవేయించి బిల్లులు స్వాహాచేసినట్లు పలువురు లబ్ధిదారులు వాపోతున్నారు. వీటిలో కొన్నింటికి సంబంధించి లబ్ధిదారులకు కొంతమొత్తాన్ని ఇచ్చి మిగిలినదానిని ఆయనే తీసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వీటిలో కొన్నింటికీ గుంతలు తవ్వకనే బిల్లులు మంజూరు చేయడం మరికొన్నింటికి బేసిన్లు బిగించి బిల్లులు మంజూరయ్యాక వాటిని తీసుకెళ్లడం జరిగింది. సుమారు 30మరుగుదొడ్ల వరకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించనట్లు తెలుస్తోంది. అంతేకాక మరుగుదొడ్ల నిర్మాణానికి జియోట్యాగింగ్ మూడుసార్లు చేయాల్సి ఉంటుంది. మొదట స్థలం, గుంతలు తవ్వాక రెండోది, సగం పనిపూర్తయ్యాక మూడోసారి జియోట్యాగింగ్ చేయాలని నిబంధనలున్నా అలా చేసిన దాఖలాలు ఇక్కడ ఏమాత్రం కనిపించలేదని విమర్శలు ఉన్నాయి. ఈ వార్డులో మరుగుదొడ్లలో సుమారు రూ.2లక్షల నుంచి 3.లక్షలదాకా అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. దీనిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని లోతుగా విచారణ చేపడితే స్వచ్ఛభారత్ లక్ష్యం నెరవేరుతుందని లబ్ధిదారులే పేర్కొనడం గమనార్హం.

## నేను రాకముందే అమలు చేశారు

నేను ఇక్కడికి రాకనే ఆ మరుగుదొడ్లు నిర్మించారు. అప్పట్లో ఎలా చేశారో నాకు తెలియదు. అయితే జియోట్యాగింగ్ ద్వారా పనులు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కమిషనర్ దృష్టికి తీసుకెళ్తా.

**- హొన్నూరుస్వామి, డీఈ**